క్లుప్తంగా

ఆలయానికి రూ.9 లక్షల వెండి వస్తువుల వితరణ



త్రిశూలాన్ని ఏర్పాటుచేస్తున్న సర్పంచ్ రామచంద్రారెడ్డి

తిరుచానూరు(చంద్రగిరి): గ్రామ దేవత పాక్కాలమ్మకు సర్పంచ్ రామచంద్రారెడ్డి దంపతులు సుమారు రూ.9 లక్షల విలువైన వెండి కిరీటం, నాగపడగ, శూలం, పూజ వస్తువులు బహూకరించారు. వాటిని శనివారం ఆలయ చైర్మన్ శ్రీధర్‌రెడ్డికి అందజేశారు. ఆలయ ప్రాంగణంలో 250 కిలోల పంచ లోహాలతో కూడిన భారీ త్రిశూలాన్ని ప్రతిష్టించారు. ఎంపీటీసీలు నరేష్ రెడ్డి, యోగానందరెడ్డి, పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో కట్టుదిట్టమైన భద్రత



తిరుపతి రూరల్: తుమ్మలగుంట కల్యాణ వెంకన్న నవరాత్రి బ్రహ్మోత్సవాలకు భద్రతను కట్టుదిట్టం చేసినట్టు చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్, తిరుపతి రూరల్ సీఐ సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. వారు శనివారం సాయంత్రం ఆలయం వద్ద సిబ్బందితో సమావేశమయ్యారు. పలు సూచనలు చేశారు.

శ్రీవారి మెట్టు వద్ద..

చంద్రగిరి: తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారిమెట్టు వద్ద కట్టుదిట్టమైన భద్రత చేపట్టనున్నట్లు చంద్రగిరి సీఐ రాజశేఖర్ తెలిపారు. బ్రహ్మోత్సవాల బందోబస్తు నిమిత్తం అన్నమయ్య, నెల్లూరు, కడప జిల్లాల నుంచి 36 మంది అదనపు సిబ్బంది శనివారం చంద్రగిరికి స్టేషన్ చేరుకున్నారు. ఆయన వారికి దిశానిర్దేశం చేశారు.

ఉపేంద్రరాజుకు డాక్టరేట్



తిరుపతి సిటీ : స్థానిక కరకంబాడి రోడ్డులోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ కే ఉపేంద్రరాజు డాక్టరేట్ పట్టా పొందారు. ఆయన వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఎస్.ఆముదప్రభ పర్యవేక్షణలో ఇంప్లిమెంటేషన్ ఆఫ్ టెక్నాలజీ, రివర్సబుల్ డేటా హైడింగ్ యూజింగ్ వేవలేట్ ట్రాన్స్‌ఫామ్స్ అండ్ కన్వల్యూషన్ న్యూరల్ నెట్‌వర్క్ అనే అంశంపై పరిశోధన చేశారు.

అండగా ఉంటాం



టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని కలిసిన ఉద్యోగులు

తిరుపతి కల్చరల్: తిరుపతి అభివృద్ధికి ఒక శాతం నిధులు కేటాయిస్తూ టీటీడీ తీసుకున్న నిర్ణయానికి తాము అండగా ఉంటామని టీటీడీలోని వివిధ ఉద్యోగ సంఘాల నేతలు ప్రకటించారు. వారు శనివారం సాయంత్రం ఉద్యోగులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడంపై టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ తిరుపతిలో సుమారు లక్ష మంది టీటీడీ, అనుబంధ సంస్థల రెగ్యులర్, కాంట్రాక్ట్, కార్పొరేషన్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారని తెలిపారు. తిరుపతిలో సుమారు 50 శాతం టీటీడీ ఆస్తులు ఉన్నాయన్నారు. తిరుపతి అభివృద్ధి బాధ్యత టీటీడీపై ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో టీటీడీ బడ్జెట్‌లో ఒక శాతం నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడం సముచితమన్నారు. దీన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఒకరిద్దరు రాజకీయ పార్టీల నేతలు అడ్డుకునే ప్రయత్నం చేయడం దురదృష్టకరమన్నారు. టీటీడీ చైర్మన్ భూమన మాట్లాడుతూ ఉద్యోగులకు తాను నిరంతరం అండగా ఉంటానని స్పష్టం చేశారు. తిరుపతిలోని టీటీడీ ఆస్తులపై మున్సిపల్ కార్పొరేషన ఒక్క రూపాయి కూడా పన్ను వేయడం లేదన్న విషయాన్ని గుర్తించాలని కోరారు.



మహాలయ అమావాస్య సందర్భంగా శనివారం కపిలతీర్థంలో తర్పణం వదులుతున్న జనం - తిరుపతి కల్చరల్

ప్రజలకు ఏమి చేశారో చెప్పండి

తిరుపతి కల్చరల్: 'మీ ప్రభుత్వ హయాంలో తిరుపతి ప్రజలకు ఏమి చెప్పండి' అని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆర్.అజయ్‌కుమార్ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మను నిలదీశారు. ఆయన శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. టీడీపీ అధికారంలో ఉండగా తిరుపతిలో అల్లుడితో కలిసి దోపిడీ చేస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన చరిత్ర మీదని విమర్శించారు. స్థానికుడిగా, ప్రజాప్రతినిధిగా ప్రజల ఆకాంక్ష మేరకు టీటీడీలో భాగమైన తిరుపతి అభివృద్ధికి ఒక శాతం నిధులు కేటాయిస్తూ టీటీడీ పాలక మండలి, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. టీడీపీ, జనసేన నేతలు తప్పుడు విమర్శ లు చేయడం మానుకోవాలని హితవు పలికారు. టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ వాసుయాదవ్, వైఎస్సార్ సీపీ నేతలు పసుపులేటి సురేష్, అమరనాథ్‌రెడ్డి, ఆనంద్, అనిల్ యాదవ్, గౌతమ్ యాదవ్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే సుగుణమ్మ విమర్శలు

తిరుపతి కల్చరల్: ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, డెప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి తిరుపతి నగరంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే విమర్శలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాళ్లు సాయికుమారి, పునీతమ్మ పద్మజ తెలిపారు. వారు శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. గతంలో ఎమ్మెల్యేగా తిరుపతి ప్రజలకు చేసిన మేలు ఏమిటో చెప్పాలని నిలదీశారు. టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డెప్యూటీ మేయర్ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు ఏర్పాటుచేసి ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. అంతేకాక టీటీడీలో భాగమైన తిరుపతి అభివృద్ధికి టీటీడీ ఒక శాతం నిధులు కేటాయించేలా చేశారని తెలిపారు. పసలేని విమర్శలు మానకుంటే ప్రజల నుంచి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. గీత, శాంత పుష్పలత పాల్గొన్నారు.

కల్యాణ వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



తిరుచ్చిపై భక్తులకు దర్శనమిస్తున్న కల్యాణ వెంకన్న

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలో వెలసిన కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. పెరటాసి మాసం నాలుగో శనివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున స్వామిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలు చేశారు. అనంతరం అభిషేకం చేశారు. ఆలయంలోని కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు కల్యాణం చేశారు. మహిళా భక్తులు నేతిదీపాలు వెలిగించారు. అదేవిధంగా వారపు ఉత్సవాల్లో భాగంగా శనివారం కల్యాణ వెంకన్న బంగారు తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, జమేదారు చిరంజీవి పాల్గొన్నారు.

నేటి నుంచి దసరా ఉత్సవాలు

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆదివారం నుంచి 24 వరకు దసరా ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం అమ్మవారికి నిర్వహించే కల్యాణం, సహస్ర దీపాలంకరణ సేవలు రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. శ్రీకృష్ణ ముఖ మండపంలో మధ్యాహ్నం 2.30 నుంచి 4 గంటలకు స్నపన తిరుమంజనం ఉంటుందని చెప్పారు. తదుపరి రాత్రి అమ్మవారికి 7 నుంచి 8 గంటల వరకు ఊంజల్ సేవను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

తిరుచ్చిపై సూర్యనారాయణ స్వామి విహారం

తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ అనుబంధ సూర్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం స్వామి జన్మ నక్షత్రమైన హస్త సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం స్వామి తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

మారుతి కార్ల మేళా ప్రారంభం



తిరుపతి కల్చరల్: భార్గవి ఆటో మొబైల్స్ ఆధ్వర్యంలో ఇస్కాన్ మందిరం వద్దనున్న మైదానంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల మారుతి కార్ల మేళాను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ ఎస్‌కే.చాందనిబాషా ముఖ్య అతిథిగా పాల్గొని మేళాను ప్రారంభించారు. భార్గవి ఆటో మొబైల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కొండా నిరంజన్ మాట్లాడుతూ మారుతి అరేనా, కార్లు వివిధ మోడల్స్‌పై రూ.41 వేల నుంచి రూ.61 వేల వరకు, నెక్సా మోడల్స్‌పై రూ.30 వేల నుంచి రూ.60 వేల వరకు ఆఫర్లు, స్కాచ్ కార్డులపై గోల్డ్ లేక, సిల్వర్ కాయిన్స్ ఇస్తున్నామని తెలిపారు. లోన్ ఎక్స్ఛేంజ్ మేళా ఆదివారం ముగిస్తుందన్నారు.

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో వేదఘోష

తిరుమల: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఉన్నత వేదాధ్యయన సంస్థ, ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 15 నుంచి 23వ తేదీ వరకు తిరుమల నాదనీరాజనం వేదికపై ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల తొమ్మిది రోజులు ఉదయం 5 నుంచి 5.45 గంటల వరకు వేద విద్యార్థులు చతుర్వేదాలతో వేదఘోష వినిపిస్తారు. అలాగే ఉదయం 5.45 నుంచి 6.45 గంటల వరకు దేశంలోని ప్రముఖ పండితులతో వేద విజ్ఞానంపై సదస్సు నిర్వహిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 4:30 నుంచి 6 గంటల వరకు భక్తి సంగీత కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమాలను ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.

ఘనంగా కోతకాల పండుగ

పాకాల : స్థానిక సీఎస్ఐ చర్చిలో శనివారం కోతకాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పలు కూరగాయలు, అరటిబొందలతో చర్చిని అలంకరించారు. ప్రత్యేక ఆరాధన అనంతరం కోతకాల పండుగ విశిష్టతను పాస్టర్ ప్రేమ్‌కుమార్ వివరించారు. మాధ్యాహ్నం నుంచి చిన్నారులకు బైబిల్ పఠనం, యువతకు వాలీబాల్, మహిళలకు మ్యూజికల్ చైర్స్, రన్నింగ్ రేస్, క్రైస్తవ పాటలు పాడడం తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సెక్రటరీ రాఘవేలు, ట్రెజరర్ అరుళ్‌సెల్వి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సత్కారం

పాకాల : సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ టీచర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి రాజేంద్ర కోరారు. పాకాలలో శనివారం సంఘం వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. ఉత్తమ టీచర్ చంద్రశేఖర్‌ను సత్కరించారు.

పసుపర్తి సూపర్ మార్కెట్‌లో తనిఖీలు

తిరుపతి తుడా: పసుపర్తి సూపర్ మార్కెట్‌లో కాలం చెల్లిన ఆహార పదార్థాలు అమ్ముతున్నారని వచ్చిన ఫిర్యాదులపై శనివారం మున్సిపల్ కార్పొరేషన్ ప్రజా ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు చేశారు. ఒక వ్యక్తి రెడీమేడ్ చపాతి కొనుగోలు చేయడానికి పరిశీలించగా దుర్వాసన వచ్చింది. దాన్ని విక్రయించే తేదీ ముగిసి ఉండడాన్ని నిర్వాహకులకు చెప్పగా వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దీంతో నగేష్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. వారు తనిఖీలు చేసి కాలం చెల్లిన పలు ఆహార పదార్థాల ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని నోటీసులు జారీ చేశారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : తిరుపతి-1 శాఖ

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** నందు నమోదు కాబడినదని తెలియ జేయడ మైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీ ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.11.10.2023న** లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాదారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1)శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ పి.వెంకటాచలపతి తండ్రి పి.సిద్దయ్య, డి.నెం.8-23, శ్రీలక్ష్మి నిలయం, ఎస్.వి.యు నాన్-టీచింగ్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ కాలనీ, చంద్రగిరి రోడ్డు, చిత్తూరు
2) పి.చంద్రకళ, భర్త పి.వెంకటాచలపతి, డి.నెం.8-23, శ్రీలక్ష్మి నిలయం, ఎస్.వి.యు నాన్-టీచింగ్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ కాలనీ, చంద్రగిరి రోడ్డు, చిత్తూరు
3)టి.శ్రీధర్, తండ్రి టి.ఆర్.హనుమంతు, డి.నెం.3-73, పుదిపట్ల గ్రామం మరియు పోస్ట్, తిరుపతి, చిత్తూరు

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.1,18,02,337 (ఒక కోటి పద్దెనిమిది లక్షల రెండు వేల మూడు వందల ముప్పైఏడు రూపాయలు మాత్రమే)
ఋణ ఖాతా నెంబరు : NRTFTRP08E00066
ఋణమొత్తం: రూ.25,00,000/- (రూపాయలు ఇరవై ఐదు లక్షలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది: 13.03.2023 స్వాధీనతా తేది: 11.10.2023

స్థిరాస్తుల వివరములు:-
చిత్తూరుజిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, చంద్రగిరి సబ్ జిల్లా, తిరుపతి రూరల్ మండలం, పేరూరు గ్రామ పంచాయతీ -53, పేరూరు గ్రామలెక్కదాఖలా సర్కారు మెట్ట సర్వేనెం.567/1 లోని స్థలం విస్తీర్ణం ఎ.2.10 సెంట్లు స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర 55అ. లేదా 16.775మీ. ఉత్తరం నుండి దక్షిణం: 47అ. లేదా 14.335 మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 2585చ.అ. లేదా 287 1/4 చ.గ. ఇందున నిర్మించిన గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్లు గల ఆర్‌సి.సి బిల్డింగ్. హద్దులు: తూర్పు: 30అ. వెడల్పు గల రోడ్డు, దక్షిణం: విక్రయదారుడు ఇతరులకు విక్రయించిన భూమి, పడమర: ఎస్.వి.యు.నాన్ టీచింగ్ ప్లాట్లు ఉత్తరం: రైల్వే పోరంబోకు భూమి

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

తేది: 11.10.2023 | **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: తిరుపతి | **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**